# "కళ్ళు"

జ్ఞానమూర్తంటే వనజకి ఎనలేని ప్రాణం

వనజన్నా జ్ఞానమూర్తికి పంచ ప్రాణాలు తన రెండుకళ్ళతో సమానం ఎందుకంటే, జ్ఞానమూర్తికి రెండుకళ్ళూ లేవు గుడ్డివాడు ఇద్దరూ ప్రేమించి పెళ్ళి చేసుకోలేదు పెళ్ళయాక ప్రేమించుకున్నారు

పెళ్ళయాక, కాలం ఎదురు తిరగడం చేత గ్రుడ్డివాడయాడు జ్ఞానమూర్తి కంట్లో స్పార్క్స్ పడి నాలుగేళ్ళుగా అలాగే కాలం గడుపుతున్నాడు కొత్తగా ఆ వూరికి టోరంటోనుంచి ఓ కళ్ళ డాక్టర్ వచ్చాడు అనేకమంది కళ్ళు ఆపరేషన్ చేసి దృష్టి తెప్పించాడు క్లిష్టమయిన కేసుల్లోకూడా విజయం సాధించాడు ఆ డాక్టర్

ఈ సంగతి తెలిసిన వనజ జ్ఞానమూర్తిని ఆ డాక్టర్ దగ్గరకి తీసుకెళ్ళి పరీక్ష చేయించింది డాక్టర్ ఆపరేషన్ చేస్తే కళ్ళు వచ్చే అవకాశం వుందని చెప్పాడు పదిరోజుల తర్వాత ఆపరేషన్ చేయడానికి అంగీకరించాడు ప్రతీరోజు వనజ జ్ఞానమూర్తిని డాక్టర్ దగ్గిరకి తిసుకెళ్తుంది ఇంజెక్షన్స్ ఇస్తున్నాడు డాక్టర్

పదిరోజుల తర్వాత ఆపరేషన్ చేసాడు డాక్టర్ మరో ఇరవై రోజులదాక తన ఆస్పత్రిలోనె వుండాలనీ, తర్వాత కట్లు విప్పుతాననీ చెప్పాడు డాక్టర్ జ్ఞానమూర్తి ఆ ఇరవై రోజులూ భవిష్యత్తు గురించి కొత్తకొత్త కలలుకంటూ గడిపాడు ఎక్కడలేని వుత్సాహం వస్తోంది రోజులు దగ్గరపడుతున్నకొద్దీ

మర్నాడే కట్లు విప్పేది కళ్ళు రాగానే, మొదట ఆ డాక్టర్ని, అటుతర్వాత వనజనీ చూడాలని తన కోరిక వ్యక్తంచేసాడు జ్ఞానమూర్తి చిరునవ్వుతో అంగీకరించాడు డాక్టర్

ఆ రాత్రి జ్ఞానమూర్తికి మెలకువ వచ్చింది అర్ధరాత్రి దాటాక

"హుష్ ఆయనకి మెలకువ వస్తే కష్టం ఇక్కడ కాదు" వినపడింది వనజ కంఠం, చిరుకోపంగా

"నా కన్సల్టింగ్ రూంకి పోదాం పద" వినపడింది డాక్టర్ కంఠం మత్తుగా

మర్నాడు వుదయం కట్లు విప్పడానికి జ్ఞానమూర్తి గదిలోకి వెళ్ళాడు డాక్టర్ నర్స్, వనజలతో

జ్ఞానమూర్తి కళ్ళకుండాల్సిన బాండేజ్ నేలమీద పడివుంది ఆమ్లెట్ తినే ఫోర్క్‌తో తన రెండు కళ్ళనీ పొడుచుకున్న జ్ఞానమూర్తి బాధగా దొర్లుతున్నాడు మంచంమీద. తడిసి గడ్డకట్టిన రక్తం పరుపుమీద నల్లగా అసహ్యంగా వుంది - అశ్లీలవంతురాలిలా

—మల్లాది వెంకటకృష్ణమూర్తి